https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 327 | కర్నూలు | గురువారం, 11 ఏప్రిల్ 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# జగన్‌ను భూస్థాపితం చేస్తేనే పీడవిరగడ

- రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది
- నాకు అనుభవం ఉంది..పవన్‌కు పవర్ ఉంది
- మా జెండాలు వేరైనా జఅఎండా ఒక్కటే
- చీకటి పాలన అంతం కోం ఓట్లు చీకుండా పొత్తు
- తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు





తణుకు,ఏప్రిల్10(శ్రీచక్ర):

సీఎం జగన్ పాలనలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని, జగన్‌ని భూస్థాపితం చేసి.. రాష్ట్రంలో చీకట్లను పారదోలుతామని స్పష్టం చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'నాకు అనుభవం ఉంది.. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది.రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే. జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం.

2

# చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ మాయం

- అధికారంలోకి రాగానే నయవంచన
- జిత్తులమారి పార్టీలను తిప్పికొట్టాలి
- గాడిదను గుర్రంగా నమ్మించే కుయుక్తులు
- చంద్రముఖిగా వచ్చి రక్తం పీలుస్తాడు
- వలంటీర్లను వద్దంటూనే పదివేలు ఇస్తాడట
- నా పాలన బాగుందనడానికి ఇదే నిదర్శనం
- మంచి జరగాలంటే మీ బిడ్డకే ఓటేయాలి
- పల్నాడు ప్రచారంలో సిఎం జగన్ పిలుపు



జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జిత్తులమారి చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయని సీఎం జగన్ మండిపడ్డారు.

పల్నాడు,ఏప్రిల్10(శ్రీచక్ర):

2

## గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాల విడుదల

విజయవాడ, ఏప్రిల్10(శ్రీచక్ర):


గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ బుధవారం ప్రకటించింది. ఫలితాలను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. జులై 28న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జరగనుందని తెలిపింది. 1:100 నిష్పత్తిలో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. గత ఏడాది డిసెంబర్ 7న గ్రూప్ -2 నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో ఏడు వారాల్లో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలీను ఏపీపీఎస్సీ ప్రకటించింది. రాష్ట వ్యాప్తంగా 899 పోస్టులకి గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 4,04,037 మంది అభ్యర్థులు గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు రాయగా 92 వేల మంది క్వాలి÷ఫై అయ్యారు. త్వరలోనే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఫలితాలను కూడా ఏపీపీఎస్సీ ప్రకటించనుంది.

## వైసీపీ పాలనలో అవినీతి రాజ్యం

- కారుమూరి అడ్డూ అదుపులేని దోపిడీ
- దోచుకున్న సొమ్ముతో హైదరాబాద్‌లో పరిశ్రమలు
- తణుకు ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్ విమర్శలు

తణుకు, ఏప్రిల్10(శ్రీచక్ర):

వైసీపీ పాలనలో తణుకు అవినీతి నేలగా మారిపోయిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఘాటు విమర్శలు చేశారు. స్థానిక మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. అవినీతి సొమ్మును మంత్రి హైదరాబాద్ తరలించాడని,బాలానగర్‌లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పంటకు మొలకలు వస్తున్నాయని రైతులు చెబితే మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చిన్నచూపు చూశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. దేశానికి అన్నం పెట్టే రైతును మంత్రి ఏడిపించారని గుర్తుచేశారు. ఆ మంత్రి కుమారుడు ఎన్నికల బరిలో ఉన్నారని, అతనికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ మంత్రుల తీరు సరిగా లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు గురించి అడిగితే ఇరిగేషన్ మంత్రి డ్యాన్సులు చేస్తాడని.. బూతులు తిట్టే మరో మంత్రి ఉన్నాడని మండిపడ్డారు. మంత్రులు బాధ్యత మరిచారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్ పాలనకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో కొన్ని త్యాగాలు చేశామని పవన్ కల్యాణ్ వివరించారు. టికెట్ల కేటాయింపులో త్యాగాలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అనకాపల్లి నుంచి అన్నయ్య నాగబాబు పోటీ చేయాల్సి ఉందన్నారు. పొత్తు వల్ల టికెట్ త్యాగం చేయాల్సి వచ్చిందని వివరించారు. సీఎం జగన్ క్లాస్ వార్ అంటున్నారు.. క్లాస్ వార్ అంటే.. డబ్బున్న వారు పేదవారిని దోచుకోవడమా..? అని పవన్ కల్యాణ్ అడిగారు. మధ్య తరగతి వారు, పేదల సమస్యలు తనకు తెలుసు అని పవన్ కల్యాణ్ అన్నారు. ఉద్యోగుల సీపీఎస్ సమస్య పరిష్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపు పరిష్కరిస్తామని హామీనిచ్చారు.





## స్వార్థ రాజకీయాలు నడుపుతున్న పవన్

- డబ్బులకు అమ్ముడు పోయిన నేత పికె
- పోతిన మహేశ్ ఘాటు విమర్శలు

2

## భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం

- నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్10(శ్రీచక్ర):

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాలొ÷-గన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.



# జగన్‌ను భూస్తాపితం చేస్తేనే పీడవిరగడ

- రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది
- నాకు అనుభవం ఉంది..పవన్‌కు పవర్ ఉంది
- మా జెండాలు వేరైనా జఎండా ఒక్కటే
- చీకటి పాలన అంతం కోం ఓట్లు చీకుండా పొత్తు
- తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు




**తణుకు, ఏప్రిల్10(శ్రీచక్ర):**

సీఎం జగన్ పాలనలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని, జగన్‌ని భూస్థాపితం చేసి.. రాష్ట్రంలో చీకట్లను పారదోలుతామని స్పష్టం చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'నాకు అనుభవం ఉంది.. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది.రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే. జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం. చీకటి పాలనను అంతం చేయడానికి ఓట్లు చీలకూడదని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ కు పారిపోతాడు. జగన్ చేతిలో చిప్ప పట్టుకుని ఎక్కడికి పోతాడో అప్పుడే చెప్పను.. పవన్ కళ్యాణ్, నేను చేసి చూపిస్తాం. 2014 నుంచి 2019వరకు ఏం జరిగిందో అర్దం చేసుకోండి. ఇప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకోండి. ఎన్నికల్లో గెలవడానికి జగన్ ముద్దులు పెట్టారు. హగ్గులిచ్చారు. ఇప్పుడు పిడి గుద్దులు కురిపిస్తున్నారు. ఏపీలోని ప్రతి పౌరుడిని అడుగుతున్నా. అభివృద్ధి కావాలా? సంక్షోభం కావాలా.. నిర్ణయించుకోండి.దగా పథకాలు కావాలా, దోపిడి లేని పథకాలు కావాలో మహిళలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్న పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతులకు కనీసం గోనెసంచులు ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ÷లుపై మొదటి సంతకం పెడతాం. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక నాయకుడు జగన్. జగన్ అయిదేళ్ల పాలనలో అప్పులు పెరిగాయి. ఏ ఒక్కరూ బాగుపడలేదన్నారు. ఒక్క జగన్ మాత్రం బాగుపడ్డారు. అధికారం అంటే దోచుకోవడమేనని జగన్ అనుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టే నేను, పవన్ కళ్యాణ్ స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాం. అయిదేళ్ల పాలనలో మమ్మల్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసు. వచ్చేనెల 13వ తేదీన మీరు ఇచ్చే తీర్పుతో తాడేపల్లిలో ఉన్న జగన్ కోట బద్ధలవ్వాలి. ఎన్నికల ముందు ఆయన ఎవరినైనా కలిశాడా. పరదాల చాటునే వెళ్ళారు. జగన్ వస్తున్నాడంటే పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. నేను వస్తున్నానంటే, పారిశ్రామిక వేత్తలు తరలివస్తారు' అని బాబు అన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి తణుకు సభలో బాబు మాట్లాడారు. 'వాలంటీర్లు కంగారు పడవద్దు.. వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది. రాజీనామాలు చేయవద్దు. మీకు అండగా ఉంటాం.అవసరమయితే పది వేలు కాదు, లక్ష రూపాయలు సంపాదించే మార్గం చూపిస్తా. కారుమూరి రూ.840 కోట్ల టీడీఆర్ బాండ్ల పేరుతో దోచుకున్నారు. తణుకులో జనసేన కార్యకర్తలపై దాడి చేశారు. అదే పవన్ కళ్యాణ్ కన్నెర్ర చేస్తే, ఆయన ఎక్కడ ఉంటారో తెలీదు. ధాన్యం తడిసిపోయిందని రైతులు అంటే వారిని బూతులు తిడతారు. అలాంటి మంత్రికి రైతులు బుద్ధి చెప్పాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.





# చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ మాయం

- అధికారంలోకి రాగానే నయవంచన
- జిత్తులమారి పార్టీలను తిప్పికొట్టాలి
- గాడిదను గుర్రంగా నమ్మించే కుయుక్తులు
- చంద్రముఖిగా వచ్చి రక్తం పీలుస్తాడు
- వలంటీర్లను వద్దంటూనే పదివేలు ఇస్తాడట
- నా పాలన బాగుందనడానికి ఇదే నిరద్శనం
- మంచి జరగాలంటే మీ బిడ్డకే ఓటేయాలి
- పల్నాడు ప్రచారంలో సింఎం జగన్ పిలుపు

**పల్నాడు,ఏప్రిల్10(శ్రీచక్ర):**

జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జిత్తులమారి చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయని సీఎం జగన్ మండిపడ్డారు. అందుకే ఇవి కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని.. మనం వేసే ఓటుతో మన తలరాతలు మార్చే ఎన్నికలు అని సీఎం జగన్ అన్నారు. గత 58 నెలలుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను భరోసా అని అన్నారు. ఇది జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని.. ప్రజలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ఇందులో జగన్ పేదల పక్షపాతి అని అన్నారు. కాబట్టి, కుటుంబంలోని ప్రతి ఓటు వైఎస్ఆర్ సీపీకి వేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒకరు లోతైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని

అన్నారు. జగన్ కు ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుందని.. చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ మంచి, పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల సమీపంలో అయ్యప్ప నగర్‌లో వైఎస్ఆర్ సీపీ మేమంతా సిద్ధం పేరుతో భారీ సభ నిర్వహించారు. చంద్రబాబు అంటేనే ఎన్నికల ముందు గంగ. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. లకలక అంటూ పేదల రక్తాన్ని తాగే చంద్రముఖి. చంద్రబాబు గురించి ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారం చూద్దాం. వీరు ఎంత ప్రమాదకారి అంటే.. వీరు చంద్రబాబుతో కూడబలుక్కొని ఒక గాడిదను తీసుకొస్తారు. ఆ గాడిదను గుర్రం అంటూ పదే పదే ఊదరగొడతారు. వీరి మోసపు రాజకీయాలు గత 30 ఏళ్లుగా చేసుకుంటూ వస్తూ ఉన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని వీరు భ్రమ కల్పిస్తారు. 2014కు ముందు ఇవే చెప్పారు. చంద్రబాబు అధికారం లోకి ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఇంత సుదీర్ఘ సమయంలో మీ ఇంట్లో, చుట్టుపక్కల ఎవరికైనా గవర్నమెంట్ జాబు వచ్చిందా? మీ బిడ్డ జగన్ వచ్చాక ఏకంగా మీ గ్రామాల్లోనే సచివాలయాలు నిర్మించి అందులో లక్షా 30 వేల ఉద్యోగాలు నియామకం చేశాం. వారిలో నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు 80 శాతం మంది పని చేస్తున్నారని జగన్ అన్నారు. మీ బిడ్డ అధికారంలోకి వచ్చాక ఒక్క వైద్య రంగంలోనే 54 వేల పోస్టులు భర్తీ చేశాడు. గతంలో ఇదే కాలంలో చంద్రబాబు కేవలం 32 వేల ఉద్యోగాలను మాత్రమే నియామకం చేశారు. మరి జాబు కావాలంటే

చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారా?. చంద్రబాబు హయాంలో ఒకరికైనా మంచి జరిగిందా?. జాబు రావాలంటే ఎవరు కావాలి?. జాబు రావాలంటే ఫ్యాను రావాలా.. లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా?. అధికారంలోకి రాగానే 2 లక్షల 31 ఉద్యోగాలు భర్తీ చేశాం. పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. గతంలో రైతుకు ఏమీ చేయని చంద్రబాబు.. ఇప్పుడు మేలు చేస్తాడట. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రొగ్రెస్ రిపోర్ట్. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబే. 'కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పగటిపూట 12 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానన్నాడు.. విడిపించాడా?

ల్గ÷తులకు సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టేశాడు.. మనం వచ్చాక రైతన్నకు తోడుగా ఉన్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతున్నకు తోడుగా ఉన్నాం. రైతన్నకు చంద్రబాబు చేసిందేమీ లేదని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది రైతు భరోసా ద్వారా రూ. 13,500 ఇచ్చాం. పగటిపూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పాం రూ.64 వేల కోట్లతో ధాన్యం సేకరణ చేపట్టాం. ఏ సీజన్‌లోని ఇన్‌పుట్ సబ్సిడీని ఆ సీజన్‌లోనే ఇస్తున్నాం. సున్నా వడ్డీకే రుణాలిచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం అని సీఎం జగన్ వివరించారు.

వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయి. వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అంటున్నాడు. ఇలాగైనా జగన్ పాలన బావుందని చంద్రబాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది. తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం‘ అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఊసరవెల్లిను మించి రంగులు మారుస్తున్న చంద్రబాబును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎండగట్టారు. ఇలాగైనా జగన్ పాలన బావుందని

బాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది?. ప్రజలు తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం‘ అని సీఎం జగన్ పేర్కొన్నారు. దోచుకోవడం, దోచుకున్నది దాచుకోవడం బాబు మనస్తత్వం. అవ్వాతాలకు ఇంటి వద్దే అందాల్సిన పెన్షన్ ఆపారు. నిమ్మగడ్డ రమేష్‌తో ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించారు. అవ్వాతాతలను ఇబ్బంది పడేలా చేశారు‘ సీఎం జగన్ ధ్వజమెత్తారు.



# స్వార్థ రాజకీయాలు నడుపుతున్న పవన్

- డబ్బులకు అమ్ముడు పోయిన నేత పికె
- పోతిన మహేశ్ ఘాటు విమర్శలు

**విజయవాడ, ఏప్రిల్10(శ్రీచక్ర):**

విజయవాడలో కూటమికి భారీ షాక్ తగిలింది. జనసేనకు షాక్ ఇస్తూ పశ్చిమ నియోజకవర్గ జనసేన ఇంఛార్జి పదవికి పోతిన వెంకట మహేష్ ఆ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. జగన్ సమక్షంలో వైకాపాలో చేరారు. వైకాపా గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. రాజీనామా అనంతరం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆవేశంలోనో.. సీటు రాలేదోనో తాను జనసేన పార్టీకి రాజీనామా చేయలేదన్న.. భవిష్యత్తు ఇచ్చేవాడు నాయకుడని, పవన్‌ను నమ్మి అడుగులేసి తామంతా మోసపోయా మని పోతిన మహేష్ ఆ లేఖలో పేర్కొన్నారు. కొత్తతరం నాయకత్వం కోసం గుడ్డిగా అడుగులు వేశామని అన్నారు. పవన్ కల్యాణ్ మార్పు తీసుకొస్తాడని నమ్మాం. 2014లో పోటీ చేయకపోయినా, 2019లో ఒక్క సీటు గెలిచిన 2024పై ఆశలు పెట్టుకున్నాం. జరుగుతున్నది, జరిగింది అర్థం కాక పిచ్చెక్కింది. అయినా పవన్ కల్యాణ్‌లో స్పందన లేదు. రాష్ట్ర ప్రజలకు, కాపు యువతకు , నాలాంటి కొత్తతరం నాయకులకు పవన్ సమాధానం చెప్పాలని, పవన్ కల్యాణ్ నిజ స్వరూపం అందరూ తెలుసుకోవాలన్నారు. మేడిపండు చూడ మేలిమి ఉండు.. పొట్ట విప్పి చూడు పురుగులుండు.. లాంటి వ్యక్తి పవన్ కల్యాణ్ అంటూ విమర్శలు చేశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే వ్యక్తితో ఇన్నేళ్ళు ప్రయాణం చేసినందుకు మామీద మాకు అసహ్యం వేస్తుంది. పార్టీ నిర్మాణం, క్యాడర్ పై పవన్ దృష్టి సారించలేదు.అన్నీ తాత్కాలికం.. అంతా నటన.. నమ్మి నట్టేట మునిగిపోయాం అంటూ వాపోయారు. ప్రజలు జనసైనికులకంటే తెలివైనవారు. పవన్ కల్యాణ్ సిద్దాంతాలు ప్రజలకు అర్థం కావట్లేదు అనుకున్నాం. ఎంత చెప్పినా ప్రజలకు జనసేన పట్ల నమ్మకం రాలేదు. 25 కేజీల బియ్యం కాదు.. 25 ఏళ్ల భవిష్యత్తు కావాలనే పవన్ కల్యాణ్ కనీసం 25 సీట్లలో పోటీ చేయలేకపోయారు అని అన్నారు. 21 సీట్లతో రాష్ట్ర ప్రజలకు, జనసేనకి ఏం భవిషత్తు ఇవ్వగలరు. పవన్ స్వార్దానికి మా కుటుంబాలు బలైపోతున్నాయన్నారు. పార్టీలో మీకు తెలియకుండా అన్నీ జరుగుతున్నాయని భ్రమ పడ్డాం. కానీ అన్నీ మీకు తెలిసే అన్నీ జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ చూపులో ద్వంద అర్థాలు ఉన్నాయి. సీట్లన్నీ తెలుగుదేశం నాయకులకే కేటాయించారు. గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు మీకోసం నిలబడతారా? జనసేన ఎందుకు పెట్టారు.. ఏం ఆశించి పెట్టారు.. అసలు జనసేన ఎవరికోసం పెట్టారు? అంటూ ప్రశ్నలు సంధించారు. పార్టీ పెట్టింది రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పెట్టారని తెలుస్తోంది. మేము రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు అమ్ముకుంటే, మీరు ఆస్తులు కొనుక్కున్నారు. మా రక్తమాంసాలపై మీరు భవంతులు కట్టుకున్నారు. కాకినాడ మేయర్ సరోజ, శేష కుమార్, విశాఖలో మహిళా నాయకురాలికి మాత్రమే పదవులు పొడిగించారు. మీ గురించి, పార్టీలో బ్రోకర్ పనులు బయట పెడుతున్నారనే భయంతోనే వాళ్ల పదవులు పొడిగించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో జనసేన నుండి పోటీకి ఒక్క కాపు నాయకుడు దొరకలేదా.. అన్ని పార్టీలు విధేయతకు పట్టం కట్టాయి. గెలిచే భీమవరం స్థానాన్ని వదిలి పిఠాపురం ఎందుకు వెళ్ళారు. భీమవరంలో టీడీపీ నాయకుడిని ఎందుకు తీసుకొచ్చి టికెట్ ఇచ్చావు. సొంతఇల్లు కట్టుకోవడానికి భీమవరం ఎమ్మెల్యే ఇబ్బందులు పెడుతున్నారని చెప్పిన మాట అవాస్తవం. ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడివి అయ్యుండి వేరే పార్టీ నేత కాళ్లు ఎందుకు పట్టుకున్నావ్? అంటూ విమర్శలు గుప్పించారు. స్వార్థరాజకీయ ప్రయోజనాలు కలిగిన వ్యక్తి పవన్. అందుకే పార్టీ నిర్మాణంపైగానీ, కేడర్‌పైగానీ ఆయన ఏనాడూ దృష్టి పెట్టలేదని పవన్‌కు పోతిన మహేష్ చురకలు అంటించారు. విజయవాడ వెస్ట్ సీటు కోసం మొదటి నుంచి ఆసక్తికర రాజకీయం నడిచింది. టీడీపీ నుంచి ఇద్దరు నేతలు సీటు కోసం యత్నించగా.. పొత్తులో భాగంగా జనసేనకు వెళ్లొచ్చనే ప్రచారం తొలి నుంచి నడిచింది. దీంతో మహేష్ పవన్ నుంచి ఆ సీటు తనకేనని మాట తీసుకున్నారు. ఈ లోపు సీన్‌లోకి అనూహ్యంగా ఎంట్రీ ఇచ్చిన ఏపీ బీజేపీ.. పొత్తులో భాగంగా ఆ సీటును తన్నుకుపోయింది. పవన్ ద్వారా చంద్రబాబు తన అనుచరుడు సుజనా చౌదరి(బీజేపీ)కి ఇప్పించుకున్నారు.

# వైకాపాకు దుర్గగుడి చైర్మన్ పైలా రాజీనామా

- త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడి

**విజయవాడ, ఏప్రిల్10(శ్రీచక్ర):**

అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకుల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజా దుర్గగుడి పాలక మండలి చైర్మన్ పైలా సోమి నాయుడు జగన్ పార్టీకి రాజీనామా చేశారు. రాజకీయాల్లోనే ఉంటా.. రాజకీయాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే ఏ పార్టీ ద్వారా ప్రజలకు సేవలందిస్తానని.. తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానని సోమి నాయుడు వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉంటూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడుగా కాంగ్రెస్ పార్టీలో పని చేశానని తెలిపారు. ఆ క్రమంలో గతంలో పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ ఆశించానని.. కానీ తనకు సీటు ఇవ్వలేదన్నారు. అయితే 2009 అసెంబ్లీ ఎన్నికల్లో మల్లికా బేగంకు అసెంబ్లీ సీట్ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. దీంతో 2017లో రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తనను నియమించారన్నారు. అలాగే 2018లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారని చెప్పారు. అనంతరం 2020లో దుర్గ గుడి పాలక మండలి చైర్మన్‌గా తనను నియమించారన్నారు. అనంతరం దుర్గ గుడి పాలక మండలి చైర్మన్‌గా తనను కొనసాగించాలని పార్టీ పెద్దలను కలిసి కోరానని.. అయితే మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు అందుకు సహకరించ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల సామాజిక వర్గానికి చెందిన తాను.. రాజకీయాల్లో ఉంటూ నా సేవలను అందరికీ అందించానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అయినా వైయస్ఆర్ సీపీ మాత్రం తనకు టికెట్ కేటాయించలేదన్నారు. మరోవైపు విజయవాడ లోక్‌సభ వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన కేశినేని నాని నుంచి ఇంత వరకు తనకు పిలుపు రాలేదన్నారు. అదీకాక వైయస్ఆర్ సీపీలో తనకు జరిగిన అన్యాయాలు, అవమానాలకు తన మనస్సు చాలా బాధపడిందని.. అందుకే ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

# ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి, ప్రజలు అప్రమత్తంగా ఉండండి


- తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- ప్రజలకు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన విజ్ఞప్తి



**కర్నూలు, ఏప్రిల్, 10(శ్రీచక్ర):**

రానున్న కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్న నేపథ్యంలో వడదెబ్బపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశిస్తూ, అదే విధంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వడగాల్పుల తీవ్రత తగ్గింపు చర్యలపై జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో వీచే వడగాలులపై ప్రజలు జాగ్రత్తగా ఉండేలా వారికి అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.. ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు..ఏప్రిల్ లోనే 46, 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది..వచ్చే నెలల్లో 50 డిగ్రీలకు చేరే అవకాశం ఉన్నందున ప్రజలు మ.12గం.ల నుండి మ.4 గం.ల వరకు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటికి రాకుండా ఇళ్లలోనే ఉండేలా చూడాలన్నారు. వేసవిలో త్రాగు నీటి సరఫరా ముఖ్యమని, ఎక్కడైనా తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.. నీటి సరఫరా చేయలేని పరిస్థితుల్లో నీటిని రవాణా చేసేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.. అనుమతులు లేవని, తాగునీటి సరఫరాలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు.. అనుమతులు వెంటనే ఇస్తామని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గ్రామ పంచాయితీలు, ఆవాస గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉందేమో చూడాలని డిపిఓను ఆదేశించారు. ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపిడిఓలు, ఈవో పీ ఆర్డీ లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.. అదే విధంగా ఉపాధి హామీ పనులకు వచ్చే వారిని ఉ.10 గంటల లోపు పనులు ముగించుకొని ఏదైనా పని మిగిలి ఉంటే సాయంత్రం సదరు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ,మండల కేంద్రాల్లో పంచాయతీ ప్రాంతాల్లో రాజకీయ ప్రమేయం లేని స్వచ్ఛంద సంస్థల ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరగకుండా అవసరం ఉన్నపుడు నీరు త్రాగుతూ ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు కూడా అత్యవసర పనులు ఉంటే తప్ప బయటికి రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నీరు లేని పరిస్థితుల్లో రైతులు వరి పంట వేయకుండా ఉండేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. త్రాగు నీటి నిల్వలను చాలా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ వివరించారు. అనంతరం శాఖల వారీగా ఆయా శాఖలు తీసుకోవలసిన చర్యల గురించి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, అదనపు ఎస్పీ నాగరాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, డిపిఎం అనుపమ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి సలీం బాషా, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డిఎంహెచ్ఓ ప్రవీణ్ కుమార్, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలని వీఆర్వోకు వినతి



**పెద్దకడబూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాములు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో బాదిత రైతులు ఉలిద్ర మేషేక్ పూరఫ్ తాయన్న, ఉలిద్ర డేవిడ్, కుమ్మరి చిన్న ఈరన్న వీఆర్వో నరసప్పకు వినతిపత్రం అందజేశారు. మూగజీవుల కోసం రైతులు మేషేక్ రూ. లక్షా 30 వేలు, డేవిడ్ రూ. 90 వేలు, కుమ్మరి చిన్న ఈరన్న రూ. మూడు లక్షల ముప్పై వేలతో వరి గడ్డి, కొర్ర గడ్డి, వేరుశనగ పొట్టు కొనుగోలు చేసి గడ్డివాములు వేసుకొన్నామని, అయితే అగ్నిప్రమాదం సంభవించి తమ గడ్డివాములు అగ్నికి ఆహుతి అయ్యాయని బాదిత రైతులు వీఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మూగజీవులకు తిరిగి పశుగ్రాసం కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. స్పందించిన వీఆర్వో నరసప్ప ప్రాథమిక నివేదిక తయారు చేసి తహసీల్దార్ సురేష్ బాబు సమర్పిస్తానని బాదిత రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముక్కరన్న పాల్గొన్నారు.

## ఆధునికరించిన జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ కార్యాలయమును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు ఏప్రిల్ 10(శ్రీచక్ర):**

బుధవారం స్థానిక కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఆధునికరించిన జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ కార్యాలయమును జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆధునికరించి జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ కార్యాలయమును ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పాస్టర్లు, మరియు మౌలానాలు ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె మధుసూదన్ రావు,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సునీల్, ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ సబిహ ఫర్విన్, మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయం సూపరిండెంట్ శ్యాం బాబు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం శ్రీ గిడ్డాంజనేయస్వామి రథోత్సవం

**పెద్దకడబూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండలంలోని తారపురం గ్రామంలో వెలిసిన శ్రీ గిడ్డాంజనేయస్వామి రథోత్సవం బుధవారం అశేష భక్తవాహిణి నడుమ రమణీయంగా జరిగింది. ఆలయ అర్చకులు అనుమేష్ స్వామి, నాగరాజు స్వామి, బసవరాజు స్వామి, పరమేశ్వరస్వామి స్వామివారికి జలాభిషేకం, ఆకు పూజ, కుంకుమార్చన, బిల్వర్చన, పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి రథాన్ని పుష్పాలంకరణతో సుందరంగా అలంకరించారు. శ్రీ గిడ్డాంజనేయస్వామి రథానికి అలంకరించేందుకు గ్రామ పెద్ద భీమ్ సేనరావు కౌశిక్ ఇంటి నుండి ఊరేగింపుగా తెచ్చారు. స్వామివారి పూర్ణకుంభం పెద్ద వీరారెడ్డి ఇంటి ఇంటి మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా రథం వద్దకు తెచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తిని ఆలయం నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశేష భక్తవాహిణి నడుమ శ్రీ గిడ్డాంజనేయస్వామి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి రథోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ లక్ష్మీ, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు జాము మూకయ్య, విజేయేంద్రరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి శ్రీ గిడ్డాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మహేష్ కుమార్ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారి రాంప్రసాద్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త వసంత కుమార్ కౌశిక్, వైసీపీ నాయకులు బజారి, రామిరెడ్డి, టీడీపీ నాయకులు డీలర్ నరసప్ప, మహదేవ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఈ ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని గుర్తించండి

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్




**కర్నూలు, ఏప్రిల్ 10(శ్రీచక్ర) :**

ఈ ఐదేళ్లలో ఎంత నష్టపోయామో ప్రతి ఒక్కరూ గుర్తించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని ఏ.క్యాంపు మాంటిస్సోరి పాఠశాలలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ప్రతి వర్గం నష్టపోయిందని చెప్పారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ ఈ ఐదేళ్ల పాలనకు.. గత టిడిపి పాలనకు తేడాను గమనించాలని కోరారు. తమ ప్రభుత్వం ఉండింటే రంజాన్‌కు తోఫా ఇచ్చేదన్నారు. ఈ ప్రభుత్వంలో రంజాన్ తోఫా ఇవ్వకుండా ముస్లింలను బాధపెడుతున్నారన్నారు. ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని సాగనంపి.. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టి.జి భరత్ కోరారు. అన్ని ధరలు పెరిగిపోయి సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొనాలని ఆయన సూచించారు. కర్నూల్లో తనను గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొచ్చి ఈ ప్రాంతంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పదవికి అర్హులైన వారిలో తాను మొదటిస్థానంలో ఉంటానని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా ప్రజాసేవ చేస్తున్న తమను ప్రజలు ఆదరిస్తే మరింత సేవ, అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## అటువారు ఇటు..ఇటువారు అటు

**అమరావతి, ఏప్రిల్10(శ్రీచక్ర):**

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అటువాళ్లు ఇటు..ఇటువాళ్లు అటు చేరుతున్నారు. తాజాగా వైకాపాకు రాజీనామా చేసిన ఎమ్మెల్సీ ఇక్బాల్ టిడిపిలో చేరారు. జనసేనకు రాజీనామా చేసిన పోతిన రమేశ్ వైకాపాలో చేరారు. వైకాపా ఎమ్మెల్సీ, హిందూపురం నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేత మహమ్మద్ ఇక్బాల్ తెదేపాలో చేరారు. అధినేత చంద్రబాబు ఆయనకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్బాల్ ఇటీవలే వైకాపాకు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీనికి సంబంధించిన లేఖలను సీఎం జగన్, మండలి ఛైర్మన్‌కు పంపారు. ఇకపోతే ఎన్నికల వేళ వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. తాజాగా జనసేన నేత పోతిన మహేష్, మాజీ ఎమ్మెల్యేలు పాములు రాజేశ్వరి, రమేష్ రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో బుధవారం ఉదయం రాయచోటి మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి, పోతిన మహేష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరి ముగ్గురికి పార్టీ జెండా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. అయితే, పోతిన మహేష్ ఇటీవలే జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్రమైన ఆరోపణలు చేసి పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. విజయవాడ వెస్ట్‌ను టికెట్‌ను బీజేపీ అభ్యర్థి సుజానా చౌదరికి పవన్ కల్యాణ్ కేటాయించడంతో పోతిన మహేష్ జనసేను వీడారు.

## చంద్రబాబు విజన్‌తో రాష్ట్రం అభివృద్ధి

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 10(శ్రీచక్ర):**

చంద్రబాబు నాయుడు విజన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని సి.క్యాంపులోని ప్రభుత్వ పెన్షనర్ల జిల్లా కార్యాలయంలో ఆయన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ ప్రభుత్వంలో ఎదుర్కొన్న ఇబ్బందులను ఆయన వారితో చర్చించారు. రాష్ట్ర విభజన అనంతరం మన రాష్ట్రంలో తెలంగాణాకంటే ఎక్కువ ఫిట్‌మెంట్ చంద్రబాబు నాయుడు ఇచ్చినట్లు టి.జి భరత్ గుర్తుచేశారు. లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఉద్యోగుల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని చెప్పారు. ఈ ఐదేళ్లు రాష్ట్రం ఎంతో వెనుకబడి పోయిందన్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం గాడినపడుతుంద్నారు. తమ ప్రభుత్వం వస్తే సకాలంలో పెన్షన్ అందిస్తామన్నారు. కర్నూలు నియోజకవర్గంలో ఉన్న 6 వేల మంది పెన్షనర్లు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని టి.జి భరత్ కోరారు. ఇక కర్నూల్లో తాము దశాబ్దాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో మంది నాయకులు వచ్చి వెళ్తుంటారని.. స్థానికంగా ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటున్న తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పెన్షనర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా తప్పకుండా కృషి చేస్తానని టి.జి భరత్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సెక్రటరీ శివారెడ్డి, ట్రెజరర్ రాజారావ్, మాజీ అధ్యక్షుడు మద్దిలేటి రెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ పాపారావ్, రిటైర్డ్ జైళ్లశాఖ అధికారి నాగేశ్వరరెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ పక్కీరయ్య, రిటైర్డ్ ఆర్.టి.ఓ శ్రీధర్, ఆర్జా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# షేక్ షంషూర్ నాయకత్వంలో టిడిపి నుంచి వైసీపీలో చేరిన 30 కుటుంబాలు

**పామూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

పామూరులో పాత స్టేట్ బ్యాంకు రోడ్డులో అక్షర కాలేజీ దగ్గర షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు కనిగిరి వైసీపీ పార్టీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి వైసిపి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షేక్ ఖాజావలి దద్దాల నారాయణ యాదవ్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి కల్లూరి రామిరెడ్డి గట్ల విజయభాస్కర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా మండల కో ఆప్షన్ షేక్ నాయబ్ రసూల్ షేక్ హాజీ గౌస్ అంబటి కొండారెడ్డి చెనికల శ్రీనివాసులు కొత్తూరు రవిబాబు, షేక్ ఖాజా మొహిద్దిన్, షేక్ రసూల్, బాలిరెడ్డి ,మీరా మొహిద్దిన్, మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బైరెడ్డి వారి ఆధ్వర్యంలో టీడీపీలోకి భారీ వలసలు





**పామూరు, మార్చే 10 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 115, పామూరు పట్టణం నుండి 40 ఎస్టి కుటుంబాలు, షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో 8 ముస్లిం మైనారిటీ కుటుంబాలు, 6 ఓసి కుటుంబాలు కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, మాజీ సర్పంచ్ రాపూరి ఆదెమ్మ, చంద్రమౌళి సారథ్యంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం రాత్రి టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాపూరి ఆదెమ్మ, చంద్రమౌళిలు మాట్లాడుతూ బైరెడ్డి జయరామిరెడ్డి సౌజన్యంతో 8 ఇండ్లతో మొదలైన ఎస్టీ కాలనీ 115 కుటుంబాలు ఉండడానికి సౌకర్యం కల్పించినటువంటి బైరెడ్డి జయరామిరెడ్డికి కృతజ్ఞతలుగా ఉంటామని మాకు అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పించి, జీవనోపాధి చేసుకోవడానికి 80 ఎకరాల భూమిని సాగు చేసుకోవడానికి ఇప్పించారని, గత ఎన్నికలలోఏదో ఒక ఛాన్స్ అని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని, ఈ ఎన్నికలలో బైరెడ్డి జయరామిరెడ్డి మాటే మాకు వేదవాక్కుగా భావించి ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు టిడిపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని పేదల కుటుంబాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా పనిచేస్తానని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీలో చేరిన వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జయరామిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి, బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రెక్కల రమణారెడ్డి, చావా సుబ్బారావు, ఉప్పుగండ్ల సురేష్, దూపాటి ప్రసాద్, మల్లెల రాజారావు భారీ సంఖ్యలో వగ్గంపల్లి గ్రామపంచాయతీ లోని ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్తులందరికీ బైరెడ్డి జయరామిరెడ్డి సారాధ్యంలో భోజన సదుపాయం కల్పించారు.

# సముద్ర జలాలలో చేపల వేట నిషేధం

**ఒంగోలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాలలో చేపల వేట చేయు యాంత్రిక పడవలు ,అనగా మేకనైజేడ్ మరియు మోటారు బోర్ల ద్వారా నిర్వహించు అన్ని రకాల చేపల వేటను దీ15.04.2024 నుండి14.06.2024 వరకు అనగా 61 రోజులపాటు వేటను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్యులను (జిఓఆర్టి) సంఖ్య 81, పశుసంవర్ధక శాఖ జారీ డైరీ డెవలప్మెంట్ మరియు మత్స్య శాఖ తేదీ15.03.2024 జారీ చేయడమైనది. సముద్ర జలాలలో చేపల వేట యొక్క ముఖ్య ఉద్దేశ్యము వివిధ చేపల, రొయ్యల జాతుల సంతానోత్పత్తి కాలములో తల్లి చేపలు మరియు రొయ్యలను సంరక్షించటం వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడము. తద్వారా సముద్ర మత్స్య సంపద సుస్థిరత సాధించును. ఈ నిషేధ ఉత్తర్వులను అనుసరించి, సముద్ర జలాలలో యాంత్రిక పడవలు (మేకనైజ్డ్ మరియు మోటార్ బోట్ల) పై మత్స్యకారులు ఎటువంటి చేపల వేట చేయకుండా మత్స్య అభివృద్ధికి సహకరించగలరు. నిషేధ ఉత్తర్యులను ఉల్లంఘించి చాపల వేట చేసిన ఎడల ఆయా బోట్ల యజమానులను ఆంధ్రప్రదేశ్ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం(AP MFR Act)1994, సెక్షన్ (4) ను అనుకరించి శిక్షార్హులు కాబట్టి అట్టి వారి బోట్లను, బోట్ల లో ఉండే మత్స్య సంపదను, స్వాధీనం పరుసుకునుటయే గాక, జరిమానా విధిస్తూ డీజిల్ ఆయిల్ రాయితీ, మరియు ప్రభుత్వం అందించే అన్ని రకాల రాయితీ సౌకర్యములను నిలుపుదల చేయబడునని తెలియజేయడమైనది. ఈ నిశ్శబ్ద కాలమును,కచ్చితంగా అమలు చేయుటకై మత్స్యశాఖ కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవి మరియు రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేయడమైనది. కావున మత్స్యకారులందరూ సహకరించవలసిందిగా కోరడమైనది.

# చంద్రబాబును నమ్మితే రాష్ట ప్రజల భవిష్యత్ బంగాళాఖాతాం

- **వైసీపీ రాష్ట ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్**



**ఒంగోలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

చంద్రబాబును నమ్మితే భవిష్యత్ బంగాళాఖాతాంలో కలుస్తుందని సూపర్ సిక్స్ హామీలతో మరోసారి మోసం చెయ్యడానికి ఆస్కార్ లెవల్లో నటిస్తున్న నిత్య మోసగాడు చంద్రబాబు అండ్ కో అని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్ అన్నారు. చంద్ర బాబు నమ్మి ఓట్లు వేసిన ప్రజలను, నట్టేట ముంచడంలో చంద్రబాబు ను మించిన వారు దేశంలో గాని రాష్ట్రంలో ఎవరూలేరనీ ఎన్నికల ముందు అధికారం లోకి రావడానికి ప్రజలకు ఏవేవో మోసపూరిత వాగ్దానాలు,అబద్దాలు, దొంగమాటలు చెప్పడం, ఎన్నికలు అయిపోయి అవసరం తీరాత నమ్మి ఓట్లు వేసిన ప్రజలను, నిలువునా మోసం చేసి బంగాళాఖాతాం లో కలపటం ఆనవాయితీగా మార్చుకున్నాడనీ ఒంటరిగా పోటీ చెయ్యలేని నిత్య మోసగాడు చంద్రబాబు ఊసరవెల్లి వెల్లి రాజకీయాలు చేస్తూ, ప్రతి ఎన్నికల్లో పార్టీలను మారుస్తూ పొత్తులు పెట్టుకుని వాళ్ళ అవసరం తీరక వాళ్ళను కూడా బంగాళాఖాతాం వాళ్ళ పార్టీలను నిమజ్జనం చేస్తూ తన మోసాల రాజకీయ జీవితంలో 73 సంవత్సరాలు వచ్చినా కూడా తన కుట్రపూరిత రాజకీయాలు మానుకోలేదనీ,14 సంవత్సరాలనుండి అధికారం లో ఉండి ఏమి చెయ్యని చంద్రబాబు బాబు షూరిటీ పేరుతొ మరోసారి 2024 ఎన్నికల్లో తన నయవంచన హామీలతో, కుట్రపురితా పూరిత పొత్తులతో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసి తన పబ్బం గడుపుకొవటానికి రోజుకో రకంగా మాటలు మాట్లాడుతూ 14 సంవత్సరాలు అధికారం లో ఉండి ఏమిచేయ్యని చంద్రబాబు%డ%కో మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో జగన్ మోహన్ రెడ్డి పెట్టిన పథకాలు అమలుచేస్తాను అనీ నమ్మండి అనే దయానియా పరిస్థితి కి దిగజారి పోయాడు. రాష్ట్ర ప్రజలు అందరు కూడా తమకు మేలు చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మరొక సారి మరొక ఛాన్స్ ఇచ్చేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని దామరాజు క్రాంతికుమార్ అన్నారు.

# నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**పామూరు, మార్చి 10 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం లోని ముస్లిం సోదరులకు, మరియు వారి కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమాజులు చేస్తూ ఆ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులవుతారని, కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతత్వంతో ఉండే పండుగ రంజాన్ అని దారపనేని పేర్కొన్నారు. రంజాన్ నమాజ్ తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని ముస్లిం సోదరులందరూ నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని తెలిపారు.

# వరదరాజులరెడ్డి సోములవారిపల్లెలో చేసిన అభివృద్ధి తెలిపాలి

**- ఎంపిపి శేఖర్ యాదవ్**




**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10,(శ్రీచక్ర):**

వరదరాజులరెడ్డి సోములవారిపల్లెలో చేసిన అభివృద్ధి తెలిపాలని ఎంపిపి శేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను అక్రమాలు చేసినట్లు నిరూపిస్తే ఎంపిపి పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కొత్తపల్లి సర్పంచి శివచంద్రారెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తాను అక్రమాలు చేసినట్లు ఆరోపిస్తున్నారని, వీటిని వారు నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు. టిడిపి వారంతా కేవలం అసత్యాలే మాట్లాడతారని, చంద్రబాబు నాయుడు నుండి కార్యకర్త స్థాయి వరకు ఇదే పరిపాటి అన్నారు. చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా వుండి చేసింది ఏమీ లేదని, దీని నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ విధంగా అసత్యాలను నమ్ముకొని, ఎదుటివారిపై బురద జల్లే చర్యలు చేస్తున్నారని విమర్శించారు. వరదరాజులరెడ్డి సోములవారిపల్లెలో ఏమి అభివృద్ధి చేశారని కేవలం ఓట్లడిగే నైతికత తనకే వుందన్నారని ప్రశ్నించారు. ఈశ్వర రెడ్డి నగర్, పెన్నా నగర్ వాసులకు ఇళ్ల పట్టాలిచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడికి కాక మరెవరికి ఇక్కడ ప్రజలు ఓట్లేస్తారన్నారు. కేవలం వైసీపీ పాలనలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సారథ్యంలోనే సోములవారిపల్లె పంచాయతీ అభివృద్ధి సాధ్యమైందని వివరించారు. ప్రజలకు కష్ట కాలంలో వరదరాజులరెడ్డి ఆయన వర్గీయులు ఏమయ్యారని ప్రశ్నించారు. ప్రజల మద్దతు ఎవరికనేది జూన్ 4వ తేదీన తేలనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన విఆర్ఏలను పరామర్శించిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ



**ఒంగోలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ మద్దిపాడులో రోడ్డు ప్రమాదానికి గురై ఒంగోలులోని వెంకటరమణ నర్సింగ్ హెూమ్ నందు చికిత్స పొందుతున్న మద్దిపాడు మండలం, వెల్లంపల్లి, కొలచనకోట గ్రామాల విఆర్ఎ లు సిహెచ్. వెంకటేశ్వర్లు, టి నరసింహారావు లను, వారి కుటుంబ సభ్యులను బుధవారం జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆసుపత్రి మేనేజ్మెంట్ వారితోను, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ తో ప్రత్యేకంగా మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. వీరు ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు జాయింట్ కలెక్టర్కు వివరించారు.

# డివిసి మోహన్ రావు కుటుంబానికి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు పరామర్శ

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

డివిసి మోహన్ రావు మృతదేహానికి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బుధవారం నివాళి అర్పించారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో నివాసం ఉండే డివిసి మోహన్ రావు బుధవారం స్వర్గస్థులైన విషయం తెలుసుకొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారి స్వగృహంలోని ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటూ ఆ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, ఎమ్మార్పీఎస్ సుధాకర్ వున్నారు.



# కలిగిరి ప్రచార బేరి కిక్కిరిసింది..!






- రోడ్ షోకు పరుగెత్తిన పట్టణ ప్రజలు..!
- ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌కి బ్రహ్మరథం
- అడుగడుగునా నీరాజనాలు బ్యాండ్ మేళం బాణాసంచా కాల్పులతో పూల వర్షంతో అపూర్వ స్వాగతం

**ఉదయగిరి/కలిగిరి, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

కలిగిరి పట్టణంలో పల్లె పల్లెకు కాకర్ల ప్రచార బేరి కిక్కిరిసింది. ముందుగా కలిగిరి పట్టణం లోని కలిగిరి అమ్మ దేవాలయంలో ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ శాసనసభ్యులు కంభం విజయరామరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక పట్టణ ప్రజలు వారికి మంగళ హారతి తో బాణాసంచా కాల్పులతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం కలికాలం. అనంతరం వారిని పట్టణ ప్రజలు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు. పట్టణంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార బేరిలో నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి కలిగిరి ప్రధాన రహదారి వెంబడి ప్రచారం నిర్వహించారు. ప్రతి షాపు వద్దకు వెళ్లి తెలుగుదేశాన్ని ఆదరించాలని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ప్రచార రథం పై అభివాదం చేస్తూ ప్రధాన రహదారుల వెంబడి రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో లో ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అభ్యర్థులు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ శాతం వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని సాగునీరు లేక బంజర భూముల సైతం బీడు భూములుగా మారాయి అన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్, సోమశిల హై లెవెల్ కెనాల్ ద్వారా నీటిని ఉదయగిరి ప్రాంతానికి తీసుకువచ్చి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదన్నారు. కల్తీ మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఇసుక మైనింగ్ దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ప్రశ్నిస్తే ఎంతటి వారినైనా హతం చేసే దానికి వైసీపీ నాయకులు బరితెగించారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పట్టాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఒక అవకాశం ఇవ్వండి అని అడిగితే రాష్ట్ర ప్రజలు వైసీపీని గెలిపిస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. బటన్ నొక్కుతున్నాను అని చెప్పి పది రూపాయలు ఇచ్చి ?100 లాగుతున్నారు అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. వాలంటీర్లు కు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వస్తే గౌరవ వేతనం 10,000 ఇస్తామని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవారికి ఒక ఇల్లు అయినా కట్టించి ఇచ్చారా అన్నారు. కాంట్రాక్టర్లకు దోసి పెట్టేందుకే పేదలకు ఇళ్ల పేరట జగన్నాటకం ఆడుతున్నారన్నారు. పునాదిరాళ్లకే అవి పరిమితం అయ్యాయని తెలిపారు. ప్రజా సేవకులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కాకర్ల సురేష్ అనే నన్ను మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ బిసి సెల్ అధ్యక్షులు గంజాం రాఘవేంద్ర సీనియర్ నాయకులు బొల్లినేని రామారావు జి శ్రీనివాసులు నాయుడు మల్లినేని హుస్సేన్ నాయుడు భాసం నరసింహనాయుడు నోటి మాల్యాద్రి రెడ్డి సిహెచ్ తాతయ్య వెంగప నాయుడు ఉసా మధు ఉస మాల్యాద్రి బొగ్గవరపు వేణు కొండపల్లి వెంకట్రావు జిర్రా పెద్ద అంకిరెడ్డి షేక్ జిలాని భాష జనసేన ఉదయగిరి ఇంచార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు నీలి ఓబయ్య దిలీప్ కుమార్ ఉదయగిరి ఇంచార్జ్ కదిరి రంగారావు నందనవనం ప్రభాకర్ రావు వాక మాల్యాద్రి తదితరులు వనిపెంట సుబ్బారెడ్డి గణపం సుదర్శన్ రెడ్డి ఆరికొండ శ్రీనివాసులు బయ్యపు రెడ్డి కేశవులురెడ్డి జనసేన మండల అధ్యక్షులు సత్యనారాయణ తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులకు కార్యకర్తలు మహిళా సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## మార్క్ పాడ్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం





**ఉదయగిరి/వరికుంటపాడు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలం లోని యర్రంరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నాడు మార్క్ పాడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్. పవన్ కుమార్ కుమార్ జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ FAQ నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని మహీంద్ర, NTJ-4, చీజీ-5, జూఎ-24SS వంటి జొన్న రకాలను సాగు చేసిన రైతుల నుండి ఒక క్వింటా ధర 3180 రూపాయలు చొప్పున, ఒక రైతుకు ఐదు ఎకరాల పరిమితితో కొనుగోలు చేయబడునని తెలియజేశారు. ఈ కొనుగోలు ప్రక్రియను మార్క్ పాడ్, డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ, నెల్లూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని జొన్న సాగు చేసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో DCMS అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్ రావు, మార్క్ఫెడ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేణు, మండల వ్యవసాయ అధికారి రవికుమార్ యర్రంరెడ్డిపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మరొక్క అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

**ఏఎస్ పేట, ఏప్రిల్10 (శ్రీచక్ర) :**



ఏఎస్ పేట మండలం కాకర్లపాడు, జమ్మవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనకు మరొక అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలను అభ్యర్థించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాకర్ల

- ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాకర్ల సురేష్

**ఉదయగిరి, ఏప్రిల్10 (శ్రీచక్ర) :**





ఉదయగిరి పట్టణంలోని మసీదులో రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని దీక్ష భూనిన ముస్లిం సోదరులతో కలిసి ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులు కాకర్ల సురేష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ప్రాంగణంలో ప్రత్యేక వేదికపై ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ రంజాన్ మాస పర్వదినాన్ని పురస్క రించుకొని దీక్ష చేస్తున్న వారందరూ విజయవంతంగా దీక్షను పూర్తి చేయాలన్నారు. అల్లా వారి కోర్కెలను నెరవేర్చాలని ప్రార్థించారు. కాకర్ల సురేష్ విందు భోజనాన్ని వడ్డించారు. అనంతరం తిపిరి బోయిన వెంగళరావు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్.కె రియాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి జోత్స్న మండల కన్వీనర్ బయన్న ఆకుల అరుణమ్మ కలివెల జ్యోతి శైలజ అక్కమ్మ ముస్లిం సోదరులు సోదరీమణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లరాయి మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్న యస్సై. విజయ్ కుమార్

- పోలీసుల అదుపులో జేసీబీలు, టిప్పర్లు,హిటాచీలు



**సైదాపురం, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం లో,ఇప్పటికే తెల్లరాయి మాఫియా కొండలు గుట్టలు, గుల్ల చేసి, వేల కోట్ల రూపాయల తెల్లరాయి ఖనిజ సంపదను రాష్ట్ర సరిహద్దులు దాటించేసాయి. ఎక్కడెక్కడినుంచో వచ్చి, మైనింగ్ మాఫియా సైదాపురం మండలంలో మాటేసి,అధికారుల కళ్ళు గప్పి, రాత్రి పగలు అనే తేడా లేకుండా తెల్లరాయి త్రవ్వకాలు చేస్తూ, కోటాను కోట్లు ఖనిజ సంపదను దోచేస్తూ, పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. ఇటువంటి వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సైదాపురం యస్సై డి. యస్.విజయ్ కుమార్, తన సిబ్బందితో కలసి పకడ్బందీగా రెక్కి నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా తెల్లరాయి త్రవ్వకాలు జరుపుతున్న, భారీ యంత్రాలను, టిప్పర్లను, జేసీబీ లను బుధవారం నాడు రాత్రి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ జోగిపల్లి పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా, తెల్లరాయి త్రవ్వకాలు జరుపుతున్నారన్న పక్కా సమాచారం తో ఈ దాడులు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ దాడుల్లో జేసీబీ, హిటచి, టిప్పర్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా త్రవ్వకాలు చేపడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆయనతో పాటు హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, సిబ్బంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోపణలు నిరూపించగలరా

- మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

టిడిపి నాయకులు చేసిన ఆరోపణలు నిరూపించగలరా అని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సవాల్ విసిరారు. బుధవారం ఆయన స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, టిడిపి నాయకులు తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు నిరూపించగలరా అని ప్రశ్నించారు. వరదరాజులరెడ్డి కూడా తమ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లా ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి తమ వలన ఆర్యవైశ్యులు బాధపడి వుంటే తాను నామినేషన్ వేయనని చెప్పగలరా అన్నారు. వరదరాజులరెడ్డి గతంలో మాజీ ఎమ్మెల్యే ఎం. వి. రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, టిడిపి నాయకులు వి.ఎస్.ముక్తియార్, ఈ. వి. సుధాకర్ రెడ్డి లను విమర్శించి, తిరిగి వారినే ఆయన అవసరం కోసం ఎన్నికల సమయంలో వాడుకున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం అని మాట్లాడే వరదరాజులరెడ్డి, కామనూరు ప్రజలకు స్వాతంత్ర్యం వుందా, కామనూరు, రాధా నగర్ ప్రజలు ప్రజాస్వామ్య బద్దంగా ఓట్లు వేశారా అని తెలపాలన్నారు. వరదరాజులరెడ్డి గతంలో ఎమ్మెల్యే గా 5 సార్లు గెలిచిన సమయంలోనే అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం ఆయన 85 సంవత్సరాల వయస్సులో ఏమి అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. అనంతరం కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ తన వార్డు ఓటర్ అయిన ఈ. వి. సుధాకర్ రెడ్డి పై గతంలో వరదరాజులరెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డి దాడి చేశారని, మళ్లీ తనపై దాడి జరగకుండా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య పాల్గొన్నారు.

# జగనన్నను ఇంటికి సాగనంపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధం





- గాడి తప్పిన వ్యవస్థను దారిలో పెట్టాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలి
- పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు. యారవ శ్రీనివాసులు. ఆకుపాటి వెంకటేష్. పిడుగు శ్రీనివాసులు

**పామూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మినీ మ్యానిఫెస్టో లో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని, పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, ఆకుపాటి వెంకటేష్, పిడుగు శ్రీనివాసులు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక అంకాలమ్మ బజారులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద మధ్యతరగతి కుటుంబాలు పెరిగిన ధరలతో విద్యుత్ చార్జీలతో, బస్ చార్జీలతో, నాసిరకం మద్యపానం వల్ల ప్రతి కుటుంబం వేల రూపాయలు నష్టపోయిందని వారు అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి 10000 20,000 ఇచ్చి లక్ష రూపాయలు పైగా తిరిగి వసూలు చేసిందని వారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలను గ్రహించి, అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీటవేసే నారా చంద్రబాబు నాయుడుకు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి మద్దతు పలకాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వాయినేని రాఘవ, సయ్యద్ అమీర్ బాబు, నీరు కట్టు నాయబ్ రసూల్, ఆకుపాటి రమణయ్య, కొండిశెట్టి రమణయ్య, షేక్ సంధాని భాష, గుత్తి మహి, షేక్ చాంద్ భాష, దేవరపు మాల్యాద్రి, మద్దిశెట్టి రమాదేవి, అనిత పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా





**గూడూరు రూరల్, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

బాలాజీ నగర్‌లోని ప్రగతి ఆఫీస్ నందు "రంజన్ తోఫా"లో భాగంగా నిరుపేద ముస్లిం కుటుంబాలు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఫిరోజ్ చికెన్ సెంటర్ అధినేత ఫిరోజ్ సహకారంతో 70 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు 70 కోళ్ళు, మార్కెట్ సెల్వి( టమాటా హోల్ సేల్)లి సహకారంతో బిర్యానీ చేసుకోవడానికి అవసరమైన టమాటాలు,2 గోంగూర కట్టలు మరియు మసాలా దినుసులను పంపిణీ చేయడం జరిగింది.అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్,సెక్రెటరీ చంద్రశేఖర్,ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు,కార్యవర్గ సభ్యులు పి.డి.కరిముల్లా, కె ఆర్ ఎం కోట వెంకటేశ్వర్లు,కుమార్ నాయుడు, పిల్లిల శీను, ఆక్వా రమేష్,వెంకటేశ్వర్లు,నారాయణ,రసూల్,నాగరాజు, కృష్ణా రెడ్డి,యశ్వంత్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన షేక్ చాంద్ బాషా, షేక్ గయాజ్



**పామూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**



కనిగిరి నియోజకవర్గంలోని హిందు ముస్లిం సోదరులకు, మరియు వారి కుటుంబ సభ్యులకు కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్బాషా బుజ్జి భాయ్, పట్టణ సచివాలయాల కన్వీనర్ షేక్ గయాజ్ లు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమాజులు చేస్తూ ఆ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులవుతారని, కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతత్వంతో ఉండే పండుగ రంజాన్ అని దారపనేని పేర్కొన్నారు. రంజాన్ నమాజ్ తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని ముస్లిం సోదరులందరూ నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు తెలిపారు.

## ఎన్నికల నియమావళిపై అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలి

**- కోట ఎంపిడిఓ శంకరయ్య**


**కోట, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల నియమావళిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలనీ కోట ఎంపిడిఓ శంకరయ్య అన్నారు.ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల పరిధిలోని 21 పంచాయతీల సెక్రటరీలతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు కు ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా నీటి, విద్యుత్,ఫ్యాన్లు,తదితర సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీ లు చూసుకోవాలన్నారు. అంతేకాకుండా వివాదాస్పదంగా ఉండే పలు పంచాయతీల్లో ఎన్నికల సమయాల్లో ఎటువంటి అవంతారాలు లేకుండా గ్రామస్థుల్లో చైతన్యవంతం తీసుకురావాలని అన్నారు.ప్రతి ఓటరు నిర్భయంగా ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్నీ పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## దేశం రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కూటమి గెలవాలి

- పేద ప్రజల సంక్షేమమే ప్రధాని మోడీ ధ్యేయం
- బిజెపిలో పలువురు చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నవీన్ గుప్తా

**గూడూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**



దేశంలో అన్ని వర్గాలు సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యమని దేశం అభివృద్ధి చెందాలంటే కూటమి గెలవాలని తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావు తనయుడు నవీన్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం స్థానిక సొసైటీలోని బిజెపి ఎంపీ కార్యాలయంలో గూడూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వేరువేరు పార్టీల నుండి బిజెపిలో నవీన్ గుప్త సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యంగా బీసీవై పార్టీ నాయకులు పవన్ కుమార్ పార్టీలో చేరిన వారందరికీ ఆయన బిజెపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మద్యం ,సాండ్, సిలికా ను దోచుకుని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలపరుస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర పథకాలుగా వైసిపి ప్రభుత్వం చెప్పుకుంటూ డప్పులు కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఏ ఒక్క పథకం రాష్ట్ర ప్రభుత్వాన్ని కాదని ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాన్ని ఓటుతో తరిమికొట్టి కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఎంపీ వరప్రసాదరావును, ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను గెలిపించాలన్నారు. గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి రాష్ట్రంగా కాక అంధకార రాష్ట్రంగా తీర్చిదిద్దారని వైసీపీలో కాంట్రాక్టర్లు, పారిశ్రామిక మికవేత్తలకు తప్ప పేద బడుగు బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదని తెలిపారు.

**వికసిత భారత్ మోదీ గ్యారెంటీ..**

మరోమారుమోదీసర్కార్ ను గెలిపించుకుందామన్నారు. ప్రజల్లోకి ప్రధానమంత్రి చేసిన సంక్షేమ ఫలాలు పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీగా వరప్రసాద్ రావును,ఎమ్మెల్యే గా సునీల్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బిందు రెడ్డి, బిజెపి పట్టణ కార్యదర్శులు గుంజి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సురేష్, బిజెపి నాయకులు మన్నెం శ్రీనివాసులు, మధిర సునీల్ కుమార్, కటికాల సురేష్, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన యాదాల వెంకట సాయి కిరణ్


**పామూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**



కనిగిరి నియోజకవర్గంలోని హిందు ముస్లిం సోదరులకు, మరియు వారి కుటుంబ సభ్యులకు పామూరు పట్టణ ఉపసర్పంచ్, ఆర్యవైశ్య ప్రముఖులు యాదాల వెంకట సాయి కిరణ్ రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమాజులు చేస్తూ ఆ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులవుతారని, కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతత్వంతో ఉండే పండుగ రంజాన్ అని దారపనేని పేర్కొన్నారు. రంజాన్ నమాజ్ తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని ముస్లిం సోదరులందరూ నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

## పట్టణ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గంటా రమణయ్య

**పామూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**



కనిగిరి నియోజకవర్గంలోని హిందు ముస్లిం సోదరులకు, మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసీపీ నాయకులు గంటా రమణయ్య రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమాజులు చేస్తూ ఆ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులవుతారని, కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతత్వంతో ఉండే పండుగ రంజాన్ అని దారపనేని పేర్కొన్నారు. రంజాన్ నమాజ్ తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని ముస్లిం సోదరులందరూ నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

## చవటపాలెంలో టీడీపీ ప్రచారం

**టీడీపీలో చేరిన పిట్టి నాగరాజు**

**గూడూరు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర) :**



గూడూరు పట్టణ సమీపంలోని సవటపాలెంలో బుధవారం రాత్రి టీడీపీ. విస్తృత ప్రచారం చేపట్టింది. మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, కనుమూరు హరిచంద్రారెడ్డి, శీలం కిరణ్ కుమార్, చాన్ బాష, పిట్టి నాగరాజు, వెంకటేశ్వరరాజు, శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాలకపక్ష నాయకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం పిట్టి నాగరాజుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు అడవికాలనీ నుండి సవటపాలెం వరకు రోడ్ షో నిర్వహించారు. మేళ తాళాలు, యువత డాన్సులతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో సవటపాలెం గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు వైఎస్సార్ సీపీతోనే సాధ్యం





- నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్
- వైసిపిలోకి జనసేన మండల బిసీసెల్ కార్యదర్శి ఈశ్వర్రావు

**కాజులూరు, ఏప్రిల్10 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే సాధ్య మని ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. జనసేన మండల బిసీసెల్ కార్యదర్శి వనుం ఈశ్వర్రావు, ఆర్యావటం జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతాకుల ప్రసాద్లు బుధవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో వైఎస్సార్సీపీలోనికి చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్, ముమ్మిడివరంకు చెందిన పార్టీ నాయకులు పితాని బాలకృష్ణ, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నూతలపాటి శ్రీనివాసరాజు తదితరులు పార్టీలోనికి చేరిన వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిందన్నారు. జగనన్న పాలన మెచ్చి ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు వైఎస్సార్సీపీలోనికి చేరుతున్నారన్నారు. అనంతరం ముమ్మిడివరంకు చెందిన పార్టీ నాయకులు పితాని బాలకృష్ణ మాట్లాడుతూ సామాజికన్యాయం పేరుతో పార్టీని స్థాపించిన జవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా శెట్టిబలిజీలకు ఒక్కసీటుకూడా కేటాయించకుండా తమ వర్గాన్ని మోసం చేసారన్నారు. ఓపికలేని చంద్రబాబుని, సరిగా మాట్లాడటంకుడా చేతకాని లోకేష్ని సీఎంని చెయ్యాలనే లక్ష్యంతో తనను నమ్ముకున్న సొంత సమాజిక వర్గానికి తీరని అన్యాయం చేసారన్నారు. అందుకే జనసేన నుంచి కార్యకర్తలంతా వైఎస్సార్సీపీలోనికి వలసలు వస్తున్నారని త్వరలో ఆ పార్టీ కాళీ అవుతుందన్నారు. కార్యక్రమంలో పెంకే ప్రసాద్ పిఎసిఎస్ చైర్మన్ కురుపూడి సూర్యనారాయణ, పాలిక వీరబాబు, గుజాపు సత్యనారాయణ, చప్పిడి విజయ్. కాకరపల్లి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# కులాల కలయికతో బావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం!





- గొల్లపాలెంలో కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి ఉమ్మడి అభ్యర్థి సుభాష్ హామీ
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా ప్రారంభింపచేద్దాం

**కాజులూరు, ఏప్రిల్10 (శ్రీచక్ర) :**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అణుగుణంగా కులాల కలయిక ద్వారా బావి తరాలకు ఆదర్శంగా నిలుద్దాం మని రామచంద్రపురం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ అన్నారు.ఈమేరకు ఆయన కాజులూరు మండలం గొల్లపాలెంలో జనసేన పార్టీ శ్రేణులతో సమావేశమై ముచ్చటించారు.ఈసందర్భంగా ఆయన రాకతో బారీస్తాయిలో ఆపార్టీ శ్రేణులు హాజరై సుభాష్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా అభ్యర్థి సుభాష్ స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూగొల్లపాలెంలో మీఅందరి కోరిక మేరకు త్వరలో కాపు కళ్యాణ మండపం నిర్మించడమే కాకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతులతో ప్రారంభింప చేద్దామని ఆయన హమి ఇచ్చారు. అలాగే తనకు ఇక్కడ అసెంబ్లీ టిక్కెట్ రావడంలో ప్రదానంగా మీ అభిమాన నేత పవన్ కళ్యాణ్ సహకారంతోనే వచ్చిందని తాను పవన్ కళ్యాణ్ వదిలిపెట్టిన బాణాన్ని అని స్పష్టం చేసారు. దీంతో ఇక్కడకు హాజరై వారంతా ఒక్కసారిగా కేరింతలు కొడుతూ పవన్ కళ్యాణ్ కిజై ,సుభాష్ కు జైజై అంటూనినాదాలు చేసారు.పవన్ మాట ఇచ్చారంటే పోషించుకొనే నేతని తాను స్వయంగా గమనించానని చెప్పారు. కులాల మద్య ఎట్టి పరిస్థితిలోనూ గొడవలు రాకూడదని కేవలం ఇద్దరి వ్యక్తులమద్యే గోడవలు రావలన్న మంచి సంకల్పంతో పవన్ కళ్యాణ్ ఆలోసించారని ఆయన అన్నారు.అలాచేసిననాడు ప్రజల మనస్సులో సిరస్థాయిగా ఉండడమే కాకుండా బావితరాకు ఆదర్శంగా ఉండగలమని దీనికి తాను వారదిగా ఉంటానని పవన్ కళ్యాణ్ అన్నారని తెలిపారు. అమలాపురంలో కులాల కలయికని మీరు శాసించారని మీమీద ప్రేమ అవసరం వచ్చినప్పుడు చూపిస్థానని చెప్పి ఇక్కడ తనకు టికెట్ రావడానికి కారణం తోపాటు రామచంద్రపురంలో రెండు దఫాలుగా తన తరపున ప్రచారం చెస్తానని చెప్పినట్లు సుభాష్ తెలిపారు.నిన్ను గెలిపించుకునే బాద్యత నాపై ఉందని పవన్ కళ్యాణ్ చెప్పా రని సుభాష్ అన్నారు .దీంతో ఇక్కడ మీఅందరి సహకారం కావాలని సభాముఖంగా ఆయన కోరారు. మీ అందరి కోరిక మేరకు ఇక్కడ కళ్యాణ మండపం సంపూర్ణంగా పూర్తి చేసి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించడానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫైల్ ఎస్థితిలో ఉందో తెలుకోమని స్థానిక నాయకులకు అప్పగించారు.కార్యక్రమంలో తోట కృష్ణ, గుబ్బల ఏసురాజు, ఆకుల పండు , మంజేరు సొసైటీ అధ్యక్షులు గండి కిషోర్,దళితనేత పి.భీమారావు ,అంగర శ్రీనివాస్ గౌడ్, పలువురు జనసైనికులు, ఉమ్మడి జనసేన, టీడీపీ, బిజేపి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకిషన్ రావుకు 12 వరకు రిమాండ్ పొడిగింపు

**ఒక్కొక్కరే బయటకు వస్తున్న బాధితులు**
**షేర్లు బలవంతంగా రాయించుకున్నట్లు కేసు**

**హైదరాబాద్, ఏప్రిల్10(శ్రీచక్ర):**

ఫోన్ ట్యాపింగ్ కేసు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు ఈనెల 12 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో రాధాకిషన్ రావు కస్టడీ ముగియడంతో ఆయనను ఉదయం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. దీంతో రాధాకిషన్‌కు ఈ నెల 12 వరకు రిమాండ్ కొనసాగిస్తున్నట్ల కోర్టు తెలిపింది. జైల్‌లో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని ఈ సందర్భంగా కోర్టుకు రాధా కిషన్ తెలిపారు. జైల్ సూపరింటెండెంట్‌ను కూడా కలవనీయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులను కోర్టు ప్రశ్నించింది. లైబ్రరీతో పాటు జైలు సూపరింటెండెంట్‌ను కలిసేలా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బాధితులు ఒక్కొక్కరిగా బయటకొస్తున్నారు. 2024 ఏప్రిల్ 4 బుధవారం నాడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పై మరో కేసు నమోదైంది. క్రియా హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్లతో కలిసి తనపై ఉన్న షేర్లు బలవంతంగా రాయించుకున్నారని చైర్మన్ వేణుమాధవ్ చెన్నుపాటి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. అంతే కాక తనపై ఉన్న యాజమాన్య హక్కులను కూడా మార్పిడి చేశారని బాధితుడు పోలీసులకు తెలిపారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు రాధా కిషన్ రావుతో సహా ఇన్ స్పెక్టర్ గట్టుమల్లు, ఎస్ ఐ మల్లికార్జున్ పలువురు పోలీస్ అధికారులపై కేసు నమోదు చేశారు. 2018 నవంబర్ లో తనను టాస్క్ ఫోర్స్ ఆఫీస్ తీసుకువెళ్లి పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించారని వేణుమాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాధా కిషన్ రావు అరెస్ట్ కావడంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసానని తెలిపారు. రాధాకిషన్ తో సహా నలుగురు అధికారులపై ఐపీసీ సెక్షన్ 386,365,341, 120(బీ) రెడ్ విత్ 34 సె÷-టక్షెన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలుస్తుంది. మరోవైపు రాధా కిషన్ రావుకు ఏప్రిల్ 12వరకు రిమాండ్ పొడిగించింది నాంపల్లి కోర్టు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన ఆయన ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్నారు. ఇవాళ్టితో రాధా కిషన్ రావు కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఈ సందర్భంగా చంచల్ గూడ జైలులో జైలు సూపరిండెంట్ ను కలవనివ్వడం లేదని.. లైబ్రరీకి వెళ్లనివ్వడం లేదంటూ మేజిస్ట్రేట్ దృష్టికి తీసుకోచ్చారు రాధా కిషన్ రావు. సూపరిండెంట్ ను కలిసేందుకు అలాగే.. లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మేజిస్ట్రేట్ ఆదేశించింది. అనంతరం రాధా కిషన్ రావును చంచల్ గూడ జైలుకు తరలించారు పోలీసులు.

## ఉమ్మడి అభ్యర్థి సుభాష్ సతీమణి లక్ష్మీసునీత స్టిల్ వెల్ పేటలో ఇంటింట ప్రచారం!

- బారీగా తరలివచ్చిన ఉమ్మడి పార్టీల శ్రేణులు



**రామచంద్రపురం, ఏప్రిల్10 (శ్రీచక్ర) :**

రామచంద్రపురం పట్టణం రెండో వార్డు కౌన్సిలర్ మీనా ప్రియాంక ఆధ్వర్యంలో తెలుగుదేశం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సతీమణి లక్ష్మీ సునీత పాల్గొని గడపగడపకు వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీనా ప్రియాంక మాట్లాడుతూ దళితులు ఎల్లప్పుడూ చంద్రబాబు వెంటే ఉంటారని రెండో వార్డ్ లో కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ కు అత్యధిక మెజార్టీ ఓట్లు సాధిస్తామని ఈసందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ తెలుగుదేశం మహిళా కార్యకర్తలు బళ్ళ లక్ష్మి దొమ్మలపాటి విజయలక్ష్మి తదితర జనసేన తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఆర్టీసీ చైర్మన్ నెక్కంటి మద్దతు కోరిన రామచంద్రపురం ఉమ్మడి అభ్యర్థి సుభాష్ !

- తెదేపా విజయానికి సహకరించాలని అభ్యర్థించిన వాసంశెట్టి
- కూటమి అభ్యర్థి వెంట నేనుంటా అంటూ హామీ ఇచ్చిన బాలకృష్ణ




**రామచంద్రపురం, ఏప్రిల్10 (శ్రీచక్ర) :**

రామచంద్రాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సీనియర్ తెలుగుదేశం నాయకులు, మాజీ ఆర్టీసి చైర్మన్ నెక్కంటి బాలకృష్ణ కిషోర్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ మేరకు బుధవారం సుభాష్ అంగర గ్రామంలో కలిసి పక్క నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న తన విజయానికి సహాయ సహకారాలను అందించాలని నెక్కంటిని కోరారు. రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించే దిశగా కలిసి పనిచేయాలని సుభాష్ ఈసందర్భంగా అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో నెక్కంటి బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ సుభాష్ సౌమ్యతను చూసి ముచ్చటేస్తుందన్నారు. విజ్ఞత కలిగిన నాయకుడు సుభాష్ ని గెలిపించి తీరుతామని ఈసందర్భంగా సుభాష్ కు హామీ ఇచ్చారు. తనకున్న అపార రాజకీయ అనుభవంతో రామచంద్రాపురం నియోజకవర్గంలో సుభాష్ గెలుపుకు తమ కృషి చేస్తామని వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణ అభ్యర్థిలో పూర్తిగా కనిపిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చినవెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**ద్వారకా తిరుమల. ఏప్రిల్ 10(శ్రీచక్ర)**



చిన వెంకన్న క్షేత్రాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వి.గోపాల కృష్ణారావు బుధవారం సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శ్రీవారు, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. ఆ తరువాత ఆలయ డిప్యూటీ ఈవో బాబురావు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఏఈఓలు ఎం.దుర్గారావు. పి. నటరాజారావు తదితరులున్నారు.

# త్వరలోనే సలార్-2 షూటింగ్




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోపాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. హను రాఘవపూడితో ఓ సినిమా లైనప్‌లో ఉంది.

# స్పీడ్ పెంచిన శర్వానంద్



రెండేండ్లుగా సైలెంట్ గా ఉన్న యువ హీరో శర్వానంద్ సినిమాల వేగం పెంచారు. ఏకంగా నాలుగైదుచిత్రాలు లైన్‌లో పెట్టాడు. తాజాగా అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. చివరగా 2022లో ఒకే ఒక జీవితం సినిమాలో కనిపించిన ఆయన ఇప్పటివరకు మరే సినిమాలోనూ కనిపించలేదు. ఈ చిత్రం తర్వాత పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడైన శర్వా తాజాగా తండ్రిగా ప్రమోషన్ కూడా పొందిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మనమే అనే చిత్రం షూటింగ్ లో శర్వా బిజీగా ఉండగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాట మంచి వ్యూస్ దక్కించుకుంది. తాజాగా తన జన్మదినం సందర్భంగా , 37 మరో రెండు చిత్రాలను ప్రకటించారు. ఇప్పుడు అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రాన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గతంలో రానాతో ఘాజీ , వరుణ్ తేజ్‌తో అంతరిక్షం , విద్యుత్ జమ్వాల్ అనే బాలీవుడ్ చిత్రం రూపొందించిన యువ దర్శకుడు సంకల్ప్ రెడ్డి తాజాగా చాలా గ్యాప్ తర్వాత మరో సినిమా రూపొందించడానికి సిద్దమైనట్లు తెలుస్తోంది.సంకల్ప్ చెప్పిన కథ నచ్చుడంతో శర్వానంద్ ఓకే చెప్పాడని ..ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెకక్కున్నట్లు, ఈ యేడాది చివరలో సెట్స్ పైకి రానునన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.




# పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం: తాప్సీ

నటి తాప్సీఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు. 'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు. అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు. వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకున్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పుర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది

# తనికెళ్ల భరణి సందేశాత్మక చిత్రం..నిర్ణయం

టాలీవుడ్ సీనియర్ నటుడు తనికెళ్ల భరణి మరో సందేశాత్మక చిత్రంతో రాబోతున్నాడు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'నిర్ణయం'. ఈ సినిమాతో సంజయ్ కుమార్, అంజలి హీరోహీరోయిన్లుగా టాలీవుడ్‌కు పరిచయం అవుతుండగా.. జెన్నీ, పీవీ కృష్ణ ప్రసాద్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అయితే తాజాగా ఈ మూవీ ఫిల్మ్ ఛాంబర్ లోని థియేటర్ లో ప్రివ్యూ కూడా పూర్తి చేసుకుంది. ఇక ఈ ప్రివ్యూ చూసిన పలువురు సినీ ప్రముఖులు మూవీ బాగుందని చిత్రయూనిట్‌ను అభినందించారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. 'నిర్ణయం'తో గతంలో అక్కినేని నాగార్జున యాక్షన్ ఫిల్మ్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు అదే టైటిల్ తో ఈ చిత్రం వస్తుంది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు భరణి చెప్పుకోచ్చాడు. శివరావు సత్తెనపల్లి సమర్పణలో వస్తున్న ఈ చిత్రంలో 'బాహుబలి' హరిశ్చంద్ర రాయల, రఘునాథ రెడ్డి, జనార్ధన్ రావు (జెన్నీ) కీలక పాత్రల్లో నటించారు. సుద్దాల అశోక్ తేజ, కుల శేఖర్ ఈ సినిమాకు పాటలు అందించగా.. కృష్ణ సాయి సంగీతం అందించారు. త్వరలోనే చిత్రయూనిట్ ఈ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనుంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**